


సుఫల
www.aksharamtelugudaily.com
# అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
అనుబంధ సంచిక
సోమవారం 16, సెప్టెంబర్ 2024 పేజీలు : 4

## ..మంత్రి పొంగులేటి పూజలు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్షరం న్యూస్:**

రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం రాత్రి కొత్తగూడెం నియోజకవర్గంలోని పలు వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన మండపాల్లో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొని నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకటరావు, మిగతా2 లో..



## గణనాథుడికి ప్రత్యేక పూజలు

### ప్రజా సంబంధాలు మెరుగుపడేందుకు

## ఉత్సవాలు దోహదం

**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని**



2లో..

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం అక్షరం న్యూస్:** కొత్తగూడెం లో పండుగలు, ఉత్సవాలు ప్రజా సంబంధాలు మెరుగుపడేందుకు దోహదపడతాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ఉత్సవ కమిటి ఆహ్వానం మేరకు పట్టణ, పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మంటపాన్ని సందర్శించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. గణేష్ ఉత్సవాలు, దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు ఏర్పాటు వల్ల ఆ ప్రాంత ప్రజల మధ్య సంబంధాలు మెరుగుపడతాయన్నారు. పూర్వీకుల నుంచి వస్తున్న సంస్కృతి సాంప్రదాయాలను మర్చిపోకుండా నేటితరం యువకులు రెట్టిపు స్థాయిలో తొమ్మిది రోజులపాటు ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.

## ..ఖమ్మం, వైరా పట్టణాల్లో మల్లు నందిని విక్రమార్క పూజలు

**ఖమ్మం/ వైరా (అక్షరంన్యూస్):** ఖమ్మం,వైరా పట్టణాల్లో వినాయక చవితి పండుగ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రులు మండపాల్లో పలు గణనాథులని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన డీప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క వారికి కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం అన్నదాన మిగతా2 లో..



## చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు రక్షణ కోసం సెప్టెంబర్ 23న కార్యక్రమానికి శ్రీకారం**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్షరం న్యూస్:** కొత్తగూడెం లో సిఐటియు జిల్లా కార్యాలయం నందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సి ఐ టి యు జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి అధ్యక్షతన జరిగగింది.




2లో..

## జవహర్ నవోదయలో కళా ఉత్సవాలు

**చొప్పదండిలోని జవహర్ నవోదయ విద్యాలయంలో జరిగిన కళా ఉత్సవములు**

**చొప్పదండి కరీంనగర్ ( అక్షరం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణం లో గల జవహర్ నవోదయ విద్యాలయం లో కళా ఉత్సవములు ఘనంగా జరిగాయి. సోమవారం రోజున కూడా ఈ ఉత్సవాలు జరుగుతా యని నవోదయ ప్రిన్సిపాల్ పీ. మంగతాయారు తెలిపారు. ఈ ఉత్సవాలలో మిగతా2 లో..



## .. మంత్రి పొంగులేటి పూజలు

(మొదటి పేజీ తరువాయి)

టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, కంచర్ల చంద్రశేఖర్, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, నాగేంద్ర త్రివేది, ఊకంటి గోపాల్ రావు, వినాయక మండప నిర్వాహకులు, కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.







## ఖమ్మం, వైరా పట్టణాల్లో మల్లు నందిని విక్రమార్క పూజలు

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమంను నందిని విక్రమార్క ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు
వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.







## చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు కమిటీ సమావేశంలో బీసీ డబ్ల్యూ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుతలనర్సింహారావు పాల్గొని మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిధులను ప్రభుత్వము ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వాలని నిర్ణయించడాన్ని తప్పుపట్టారు. దీనికి వ్యతిరేకంగా కార్మికులంతా సెప్టెంబర్ 23న హైదరాబాదులో జరిగే కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నాకు పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు . కార్మికులకు రక్షణగా ఉన్న సంక్షేమ పథకాలను బోర్డు ద్వారానే అమలు చేయాలని డిమాండ్ చేశారు ప్రమాద మరణం, సహజ మరణం, శాశ్వత మరియు పాక్షిక అంగవైకల్యాలకు ఇచ్చే నష్టపరిహారాల స్కీములను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పటం అన్యాయమని ఇది సంక్షేమ బోర్డును పూర్తిగా బలహీనపరుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర చట్టంలోని కార్మిక అనుకూల విధానాలను అమలు చేయాల్సిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ఆరు లక్షల 30 వేల రూపాయలు ఉన్న ప్రమాద మరణం పరిహారాన్ని ఐదు లక్షల రూపాయలకు తగ్గించడం కార్మికులకు నష్టదాయకమైన చర్య అని సిఐటియు విమర్శించింది. ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలకు నిధులు పెంచాలని ప్రమాద మరణ పరిహారాన్ని 10 లక్షల రూపాయలకు సహజ మరణం పరిహారాన్ని ఐదు లక్షల రూపాయలకు పెంచాలని సిఐటియు డిమాండ్ చేసింది అలాగే ప్రసవానికి వివాహానికి ఇచ్చే కానుకలను లక్ష రూపాయలకు పెంచాలని డిమాండ్ చేసింది కార్మికుల సంక్షేమం కోసం ఉద్దేశించిన సంక్షేమ బోర్డులో కార్మికుల నిధులను అడ్డగోలుగా దారిమల్లిస్తున్నారని గత ప్రభుత్వం 1350 కోట్లు నిధులు అక్రమంగా దారిమల్లించిందని ఆ నిధులను తిరిగి సంక్షేమ బోర్డులో జమ చేయాలని డిమాండ్ చేశారు సంక్షేమ బోర్డు ద్వారానే కార్మికులకు సౌకర్యాలు కల్పించాలని ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించే టెండర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల అందరి దగ్గర సంతకాల సేకరణ నిర్వహించి ముఖ్యమంత్రి పంపించాలని కోరారు. ఇప్పటికే అనేక ఇబ్బందులు పడుతున్న భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు నిధులనుదూరంచేయటం సరైనదికాదని ప్రభుత్వంతీసుకున్న నిర్ణయం రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తన బాధ్యతల నుంచి తప్పించుకోవటానికే ఇన్సూరెన్స్ కంపెనీలను ఆహ్వా నిస్తుందనిఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి హెచ్చరించినారు. సెప్టెంబర్ 23న హైదరాబాద్ దర్నాకు జిల్లాల నుండి పెద్ద ఎత్తునకార్మికులు తరిలిరావాలని విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుర్రం రాములు, ఈసపోనురాంబాబు,బూష రమేష్ నక్క.సత్యనారాయణ,రుంజాసుధాకర్,బిల్లాముత్యాలరావు,బుద్దివెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుడికి ప్రత్యేక పూజలు

## ప్రజా సంబంధాలు మెరుగుపడేందుకు ఉత్సవాలు దోహదం

(మొదటి పేజీ తరువాయి)

ఆర్థిక వనరులను సమకూర్చుకొని ప్రజల్లో ఆద్యాత్మికతను నింపుతూ తద్వారా సమాజంలో శాంతికి దోహదపడుతున్న కమిటీల కృషి హర్షణీయమన్నారు. ప్రతి ఒక్కరు మన ప్రాంతాల సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకునేందుకు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, వాసిరెడ్డి మురళి, నేరెళ్ల సమాఖ్య, పిడుగు శ్రీనివాస్, లగడపాటి రమేష్,గడ్డం ప్రభాకర్, బోయిన విజయకుమార్, యూసుఫ్, నేరెళ్ల రమేష్, సతీష్బ, అస్మద్ ఖాన్తు, సురేష్, రూపేష్ తదితరులు పాల్గొన్నారు.







## జవహర్ నవోదయలో కళా ఉత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)



తెలంగాణా రాష్ట్రములోని తొమ్మిది నవోదయ విద్యాలయాలు పాల్గొన్నాయి తెలిపారు. ఈ ఉత్సవాలని రిటైర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ దాస్యం సేనాదిపతి ప్రారంభించారు. ఈ ఉత్సవాలలో నృత్యం, పాటలు,చిత్ర లేఖనం విభాగం లలో విద్యార్థినీలు అందరినీ అలరించారు. ఏముఖ్య అతిధి దాస్యమ్ సేనాధిపతి మాట్లాడుతూ విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమం లు చాలా ముఖ్యమని , ఇలాంటి కార్యక్రమం లని పెంపొందించాలని అన్నారు. ప్రిన్సిపాల్ మంగతాయారు ఉత్సవాల స్వాగత ఉపన్యాసం ని ఇచ్చారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా కే. బీ. శర్మ,మ్యూజిక్ డైరెక్టర్ కట్ట మంజుల,బాల భవన్ సూపరిండెంట్ సత్యనారాయణ , థియేటర్ ఆర్టిస్ట్ సంగం రాదాకృష్ణ లు న్యాయ నిర్ణేతలు గా పాల్గొన్నారు.

## కాట్నపెల్లిలో అన్న ప్రసాద సామాగ్రి అందజేత



**చొప్పదండి/ కరీంనగర్,సెప్టెంబర్ 15 (అక్షరం న్యూస్ ):** చొప్పదండి మండలం లోని కాట్నపల్లి గ్రామం లో బొజ్జగణపతి తొమ్మిది రోజులు పూజలు నిత్య అన్నదానాలు ధూప నైవేద్యాలతో ఆరాధించి తొమ్మిది రోజుల గడిచిన తర్వాత సోమవారం రోజున బొజ్జ గణపతి శోభయాత్రకు బయలుదేరు సమయంలో భక్తులకు, కమిటీ నిర్వాహకులకు ఇబ్బంది కలగకుండా కాట్న పెల్లి లోని అన్ని వినాయక మండపంల నుండి బయలుదేరుతున్న బొజ్జ గణపతులకి అన్న ప్రసాదం ను కాట్నపెల్లి మాజీ ఎంపీటీసీ కట్టే కోల తార- లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.

## గణేశా నవరాత్రులలో వేలంపాటలో లడ్డును దక్కించుకున్న... సరాబు మణికంఠ



**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 15 (అక్షరంన్యూస్):**

తల్లాడ ఆర్యవైశా కళ్యణ మండపంతో నిర్వహించిన గణేశా నవరాత్రులలో భాగంగా 9 వ రోజు కమిటీ నిర్వహించిన లడ్డా
వేలం పాట లో లడ్డా ను సరాబు . మణికంఠ దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేశుని ఆశీస్సులు మా
కుటుంబం సభ్యులకు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆర్యవైశా సంఘం కోరుకున్నారు.

## నూతనంగా చేపట్టిన ఓటర్ లిస్ట్ విధానంలో తప్పులు జరిగాయి

**- జనసేన అధ్యక్షుడు రెహమాన్ అరోపణ**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/దమ్మపేట మండలం/సెప్టెంబర్ 15/అక్షరం న్యూస్:** గతంలో జరిగినటువంటి ఓటర్ లిస్ట్ లో ఎటువంటి మార్పులు చేయకుండా, ఉన్నది ఉన్నట్లుగా సూచించారని ఉన్నదానిలోనే అనేక తప్పులు జరిగాయని దమ్మపేట మండల జనసేన అధ్యక్షులు షేక్ రెహమాన్ ఆరోపించారు. గత ప్రభుత్వం ఎన్నికలలో పంచాయతీకి సంబంధించి స్వలాభాల కోసం ఒకే ఇంటికి సంబంధించిన రెండు ఓట్లు కూడా ఉన్నాయని ఈసారి అయినా అవి ప్రస్తుత ప్రభుత్వ కనుసన్నలలో మారుతాయని ఆశించిన చివరికి నిరాశే మిగిలిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం సత్వరమే మరల ఓటర్ల జాబితా యొక్క విచారణ నిర్వహించి నిజమైన నివేదికను అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.



## అయ్యప్ప గుడి వినాయక విగ్రహం వద్ద నవరాత్రుల పూజలు

**చొప్పదండి /కరీంనగర్,సెప్టెంబర్ 15 (అక్షరం న్యూస్ ):** చొప్పదండి పట్టణం లోని అయ్యప్ప గుడి దగ్గర ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద శ్రీ వినాయక నవరాత్రోస్తవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం రోజు గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే ఆదివారం కూడా సాయంత్రం భక్తులకు అల్పాహారం అందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా ,చిన్న పెద్ద తేడా లేకుండా ప్రజలు అందరు పాల్గొని శ్రీ వినాయక నవరాత్రి వేడుకల్లో పాల్గొంటున్నారు అని అన్నారు .ఈ తొమ్మిది రోజులు వారు నెలకొల్పిన శ్రీ వినాయక ప్రతిమ వద్ద రోజు వారీగా ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించామని అన్నారు . అలాగే అన్న దాన కార్యక్రమం తో పాటు, దీపారాధన, కుంకుమ అర్చన పూజలలో భక్తులు భక్తి శ్రద్ధలతో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బుధవారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి మధ్యాహ్నం శ్రీ వినాయక శోభా యాత్ర పట్టణ వీదుల గుండా భక్తి పారవశ్యం తో భజ భజంత్రిలతో ఊరేగిస్తూ నిమర్జనం చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమం లో చల్ల



శివా రెడ్డి, చల్ల అనూష్, పిట్టల సత్యం, అనుమండ్ల రాజ శేఖర్, భక్తులు పాల్గొన్నారు.

## శాంతి నగర్ గణేష్ మంటపం వద్ద పూజలు

**-భక్తి శ్రద్ధలతో వినాయక నవరాత్రుల పూజలు**

**చొప్పదండి/ కరీంనగర్ ,సెప్టెంబర్ 15( అక్షరం న్యూస్ ):** చొప్పదండి పట్టణం లోని శాంతి నగర్ లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద నవరాత్రుల పూజలు భక్తి శ్రద్ద లతో నిర్వహిస్తున్నారు. నేడు వినాయక నిమజ్జన కార్యక్రమం జరుపుతామని తెలిపారు. శాంతి నగర్ లోని యువకులు గత కొన్ని సంవత్సరాలనుండి గణేశుని ప్రతిమని ఏర్పాటు చేస్తున్నారు. తొమ్మిది రోజుల నుంచి గణేశునికి నికి పూజలు నిర్వహించడమే కాకుండా అన్నదాన కార్యక్రమం లు, దీపారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.



# నిత్య అధ్యయనశీలి కామ్రేడ్ ఏచూరికి నివాళి




**- నిత్య అధ్యయనశీలి కామ్రేడ్ ఏచూరి స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఘన నివాళులు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ 15 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ :** మంచికంటి భవన్ లో అధ్యయనం స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఏచూరి సంతాప కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏచూరి చిత్రపటానికి ముందుగా సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్టడీ సర్కిల్ జిల్లా కన్వీనర్ ఏజె రమేష్ అధ్యక్షతన జరిగిన సభలో మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. అమరజీ కామ్రేడ్ ఏచూరి నిరంతరం అధ్యయనం చేస్తూ సమాజ పరిణామక్రమాన్ని భౌతిక పరిస్థితులకు అనుగుణంగా అంచనా వేసి పోరాటాలకు శ్రీకారం ఎలా చుట్టాలి అనేది రూపకల్పన చేసి నూతన సమాజ నిర్మాణం కోసం కృషి చేసిన మహనీయుడు అని అన్నారు. విద్యార్థి దశ నుంచే అధ్యయనంపై మక్కువ పెరిగి జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీలో భారతదేశానికి దిక్సూచిగా ఉండాలి అని అకుంఠిత దీక్షతో భారత దేశ నిర్మాణంలో విద్యార్థులకు కీలకపాత్ర పోషించాలని సమ సమాజ స్థాపనకై విద్యాలభ్యసిస్తూనే, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని తలచి తోటి విద్యార్థులతో చర్చగోష్టులు చేసి ప్రపంచ మేధావులు రచించిన పుస్తకాలను అధ్యయనం చేసి తోటి విద్యార్థులకు వివరించేవారను, తను నిత్యం ఆచరిస్తూ కమ్యూనిజం సిద్ధాంతాన్ని అపోసన పట్టుకొని భావితరాలకు మార్గదర్శకం అయ్యారాన్నారు . మన భారతదేశంలో ఉన్న ప్రముఖులే కాక ప్రపంచంలో ఉన్న మేధావులు సైతం గర్వించదగ్గ గొప్ప సైబంతిక వేత్త అని అన్నారు. రాజకీయాలలో ప్రవేశం చేసి అంచలంచలుగా పార్లమెంటు సభ్యుడుగా ఎదిగిన సమయంలో బూర్జువా పార్టీలతో వస్తున్న అనేక సైద్ధాంతిక సమస్యలపై అవగాహన కలిగి ఉండే వారన్నారు. దేశం ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న సమయంలో.. ఒకవైపు మతోన్మాద భావాలు కలిగిన రాజకీయాలు మరోవైపు అన్ని వర్గాలపై భారాలు మోపే పాలకవర్గ విధానాలపై సమానంగా పోరాటాలు నిర్వహిస్తూ భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీలు సరైన మార్గంలో నడిచే విధంగా ఆలోచనలు చేయడంలో దిట్టగా ఆయన నిలిచారనీ అన్నారు. భావితరాలకు ఆదర్శంగా నిలిచేలా ప్రతి సమస్యపై నిరంతరం అధ్యయనం చేసి స్పష్టమైన అవగాహనతో ముందుకెళ్లేలా ఆలోచన చేసేవారని ఆయన అన్నారు. ఉన్నత సామాజిక వర్గ కుటుంబంలో పుట్టినా కూడా తన ఆలోచనలు, ఆచరణ అన్ని వర్గాల ప్రజల కోసం అహర్నిశలు ప్రజల కోసం శ్రమించిన మహా నాయకుడు కామ్రేడ్ ఏచూరి అని అన్నారు. అధ్యయనం పోరాటం నినాదాన్ని ఉనికిపుచ్చుకొని కడవరకు పోరాటాలు చేసే ఎర్రజెండా ను వదలకుండా చివరి కంటూ జనం కోసం పాటుపడిన ఒక మేధావిని ప్రపంచం కోల్పోయిందని ఆయన అన్నారు. భౌతికంగా మన మధ్య లేకపోయినప్పటికీ కలలుకున్న ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాలని ప్రతి సమస్యపై అధ్యయనం చేస్తూ భౌతిక పరిస్థితులు అంచనావేసి నిరంతరం జనం కోసం పాటుపడాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే బ్రహ్మచారి జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ భూక్య రమేష్ స్టడీ సర్కిల్ సభ్యులు కే సత్య , నందిపాటి రమేష్, ఉపేష్, రామ్ చరణ్, తదితరులు పాల్గొన్నారు.




# అశ్వరావుపేట నియోజకవర్గ పరిధిలో భారత్ గ్యాస్ సేవలు..



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/దమ్మపేట మండలం/సెప్టెంబరు 13/అక్షరం న్యూస్:** అత్యంత గిరిజన ప్రాంతమైన అశ్వరావుపేట నియోజకవర్గంలో ప్రజలువంట చెరకుకేపరిమితమైన రోజులలో భారత్ ప్రభుత్వం చేపట్టిన అత్యంత మహిళల యొక్క ఉపయోగకరమైన కార్యక్రమం వంటగ్యాస్. దీనికి సంబంధించి ప్రభుత్వం చేపట్టిన అనేక నియమ నిబంధనల ప్రకారం ప్రభుత్వం వారు విధించిన విధానాల ప్రకారం ప్రజలు గ్యాస్ వినియోగానికి అలవాటు పడ్డారు. కానీ వంట గ్యాస్ విధానం సామాన్య ప్రజలకు అందని ద్రాక్షగా, సంపన్నులకు అత్యంత చేరవుగా మారిన విషయం విజితమే. గతంలో వంట గ్యాస్ సంపాదించాలంటే మండల పరిధిలోని అధికారులు వారి విధించిన నియమ నిబంధనల ప్రకారం వంటగ్యాస్ క్యూ లైన్ లో నిలబడి తీసుకోవాల్సిన పరిస్థితి ఉండేది. అది కూడా వస్తే వస్తుంది లేకపోతే లేదు అశ్వరావుపేట పరిధిలోని గ్రామాలకు వంట గ్యాస్ సరఫరా కావాలి అంటే ఆంధ్రకి సంబంధించినటువంటి జంగారెడ్డిగూడెం, చింతలపూడి ప్రాంతాల నుండి గ్యాస్ రావాల్సిన పరిస్థితి ఉండేది. దాని తర్వాత కొత్తగూడెం ప్రాంతమైన పెనగడప నుండి సరఫరా చేయించడం జరిగేది.

నియోజకవర్గ కేంద్రానికి ఎటు చూసినా 100 కిలోమీటర్ల దూరం నుంచి గ్యాస్ అందించడం అనేది చాలా ఇబ్బందికరంగా ఉండేది. ఇటువంటి తరుణంలో శ్రీ సాయి భారత్ గ్యాస్ ఏజెన్సీ అశ్వరావుపేట కేంద్రానికి చెందిన సీమకుర్తి వారు చేపట్టిన గ్యాస్ ఏజెన్సీ నియోజకవర్గం యొక్క అన్ని గిరిజన గ్రామాలకు మరియు పట్టణాలకు సకాలంలో వంట గ్యాస్ అందజేసే విధంగా వారు ప్రణాళిక సిద్ధం చేసి సొంతంగా వాహనాల ద్వారా అవసరమైన వినియోగదారులకు వెంటనే అందించే విధానం చేయడం పట్ల స్థానిక ప్రజలు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ప్రపంచాన్ని వణిగించిన కరోనా రోజుల్లో సైతం ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమాచారం అందించిన వెంటనే తమ ఇంటి వద్దకు భారత్ గ్యాస్ బండను అందించిన ఘనత యాజమాన్యానికి కలదని అలాగే తమ వద్ద పనిచేస్తున్నటువంటి సిబ్బందిని వినియోగదారులను ఎటువంటి ఇబ్బందులకు గురి చేయకుండా అవసరమైన వెంటనే వారికి గ్యాస్ బండను అందించాలని ఆదేశాలు జారీ చేసిన యాజమాన్యం పట్ల వినియోగదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భారత్ గ్యాస్ యాజమాన్యం విధించిన నిబంధనల ప్రకారం ప్రకృతి విపత్తులు వర్షం, చలి తుఫాను అనేది లేకుండా ప్రజలకు వంటగ్యాసనం ఇంటి వద్ద అందించిన సిబ్బంది పట్ల గ్యాస్ వినియోగదారులు సంతృప్తి పరంగా ఉన్నట్లు తెలియజేస్తున్నారు.

